www.aksharadarbar.com
సోమవారం 06, మే 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :79 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

వరంగల్‌పై కాంగ్రెస్ ఫోకస్

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో గెలుపును కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇప్పటికే రెండుసార్లు వరంగల్ పార్లమెంటు నియోజకవర్గానికి వచ్చిన ఆయన తాజాగా మరోసారి ఈ నియోజకవర్గ పర్యటనకు రానున్నారు.

— అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

- గెలుపే లక్ష్యంగా ప్రణాళిక
- ఇప్పటికే రెండుసార్లు పర్యటించిన సీఎం
- నేడు మరోసారి రాక
- ఈస్ట్, వెస్ట్ లో రోడ్ షోలకు ఏర్పాట్లు

02

తొలిసారి బరిలో..

- మొన్నటి వరకు ముగ్గురిది ఒకే పార్టీ
- నాటకీయ పరిణామాలతో టికెట్లు దక్కించుకున్న అభ్యర్థులు
- అగ్రనేతల ప్రచారంతో హీటెక్కిన్న రాజకీయం
- విమర్శలు గుప్పిస్తున్న పార్టీలు
- వరంగల్ పార్లమెంటు స్థానంపై ప్రత్యేక దృష్టి

ఇద్దరు డాక్టర్లు.. ఒక కాంట్రాక్టర్

02

వరంగల్ లోకసభ స్థానానికి పోటీచేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు మొదటిసారి రంగంలోకి దిగినవారే. తండ్రి వారసత్వంగా అనూహ్యంగా టికెట్ దక్కించుకున్నఅభ్యర్థి ఒకరైతే.. పార్టీలో జరిగిన నాటకీయ పరిణామాల నేపథ్యంలో టికెట్ దక్కించుకున్నది మరోకరు.. వ్యూహాత్మకంగా బీ ఫారం కైవసం చేసుకున్న అభ్యర్థి ప్రధాన పార్టీ నుంచి బరిలో దిగారు. ఈ అభ్యర్థులందరూ కొద్ది రోజుల కిందటి వరకు ఒకే పార్టీలో పనిచేసిన వారే. పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక జరిగిన రాజకీయ సమీకరణాలతో వేర్వేరు పార్టీల్లో చేరారు. అలా పార్టీ కండువా మార్చారో లేదో ఇలా లోకసభ ఎన్నికల్లో టికెట్ దక్కించుకోవడంలో సక్సెస్ అయ్యారు. మరీ ఎన్నికల్లో విజయం ఎవరు విజయం సాధిస్తారో వేచి చూడాల్సిందే. ఎలాంటి రాజకీయ పదవులు అనుభవించని కడియం కావ్య కాంగ్రెస్ అభ్యర్థినిగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేగా రెండు సార్లు విజయం సాధించిన బీజేపీ క్యాండెట్ ఆరూరి రమేష్ మొదటిసారి లోకసభలో అడుగుపెట్టడానికి నియోజకవర్గాన్ని చుట్టేస్తున్నారు. జడ్పీ చైర్మన్ గా వ్యవహరిస్తున్న సుధీర్ కుమార్ బీఆర్ఎస్ నుంచి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. కావ్య, సుధీర్ డాక్టర్లు కాగా, కాంట్రాక్టర్ రమేశ్ రాజకీయాల్లోకి వచ్చారు. ఈ ముగ్గురు తొలిసారి లోకసభకు ప్రధాన పార్టీల నుంచి పోటీచేస్తున్న వారే కావడం గమనార్హం. వరంగల్ పార్లమెంటు స్థానానికి 42మంది బరిలో ఉన్నారు. ఈ నియోజకవర్గం వరంగల్, హనుమకొండ, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో విస్తరించి ఉంది. మొదటిసారి పోటీలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులపై 'అక్షర దర్బార్' ప్రత్యేక ఫోకస్.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

కవితకు బెయిల్ నిరాకరణ

తిహార్ జైలులో ఎమ్మెల్సీ

03

- భూపాలపల్లి, పరకాల రైల్వే లైన్ అనుసంధానం
- రైల్వే డివిజన్ గా కాజీపేట రైల్వే స్టేషన్
- వరంగల్ - హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్
- మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ
- మేడారం జాతరకు జాతీయ హోదా
- బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ మేనిఫెస్టో విడుదల

03

వరంగల్‌కు భూగర్భ డ్రైనేజీ

వరంగల్ మహానగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి కృషి చేస్తానని వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేశ్ అన్నారు. ఈనెల 8న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరంగల్ పర్యటన నేపథ్యంలో సోమవారం ఆయన హనుమకొండ హంటర్ రోడ్డులోని బీజేపీ పార్లమెంట్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అభ్యర్థిగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి అరూరి సంకల్ప పత్రం (మేనిఫెస్టో) విడుదల చేశారు. వరంగల్ మహానగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. మామునూర్ ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు అనుమతులు తీసుకొస్తానని చెప్పారు. కాజిపేట రైల్వే స్టేషన్ ను డివిజన్ స్థాయిలో అంతరార్జతీయ ప్రమాణాలతో అభివృద్ధికి, వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి, పసుపు, ఉద్యాన వనాల అభివృద్ధికి, వస్త్ర పరిశోధన కేంద్రం ఏర్పాటుకు హామీ ఇచ్చారు.

– అక్షర దర్బార్, హనుమకొండ

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

తొలిసారి బరిలో..

ఇద్దరు డాక్టర్లు.. ఒక కాంట్రాక్టర్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి :

- ప్రధాన పార్టీల అభ్యర్థులు పాతకాపులే
- నాటకీయ పరిణామాలతో టికెట్లు దక్కించుకున్న అభ్యర్థులు
- అగ్రనేతల ప్రచారంతో హీటెక్కిన్న రాజకీయం
- విమర్శలు గుప్పిస్తున్న పార్టీలు
- వరంగల్ పార్లమెంటు స్థానంపై ప్రత్యేక దృష్టి

వరంగల్ లోకసభ స్థానానికి పోటీచేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు మొదటిసారి రంగంలోకి దిగినవారే. తండ్రి వారసత్వంగా అనూహ్యంగా టికెట్ దక్కించుకున్న అభ్యర్థిని ఒకరైతే.. పార్టీలో జరిగిన నాటకీయ పరిణామాల నేపథ్యంలో టికెట్ దక్కించుకున్నది మరోకరు.. వ్యూహాత్మకంగా బీ ఫారం కైవసం చేసుకున్న అభ్యర్థి ప్రధాన పార్టీ నుంచి బరిలో దిగారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు కొద్ది రోజుల కిందటి వరకు ఒకే పార్టీలో పనిచేసిన వారే. పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక జరిగిన రాజకీయ సమీకరణాలతో వేర్వేరు పార్టీల తీర్థం పుచ్చుకున్నారు. అలా పార్టీ కండువా మార్చారో లేదో ఇలా లోకసభ ఎన్నికల్లో టికెట్ దక్కించుకోవడంలో సక్సెస్ అయ్యారు. మరీ ఎన్నికల్లో విజయం ఎవరు విజయం సాధిస్తారో వేచి చూడాల్సిందే. ఎలాంటి రాజకీయ పదవులు అనుభవించని కడియం కావ్య కాంగ్రెస్ అభ్యర్థినిగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేగా రెండు సార్లు విజయం సాధించిన బీజేపీ క్యాండెట్ ఆరూరి రమేష్ మొదటిసారి లోకసభలో అడుగుపెట్టడానికి నియోజకవర్గాన్ని చుట్టేస్తున్నారు. జడ్పీ ఛైర్మన్ గా వ్యవహరిస్తున్న సుధీర్ కుమార్ బీఆర్ఎస్ నుంచి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. కావ్య, సుధీర్ డాక్టర్లు కాగా, కాంట్రాక్టర్ రమేష్ రాజకీయాల్లోకి వచ్చారు. ఈ ముగ్గురు తొలిసారి లోకసభకు ప్రధాన పార్టీల నుంచి పోటీచేస్తున్న వారే కావడం గమనార్హం. పార్లమెంటులో అడుగుపెట్టడానికి వీరు కృషి చేస్తున్నారు. వరంగల్ పార్లమెంటు స్థానానికి 42మంది బరిలో ఉన్నారు. మొదటిసారి పోటీలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థుల పై 'అక్షర దర్బార్' ప్రత్యేక కథనం.

బీఆర్ఎస్ లో పనిచేసిన వారే

బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్, కాంగ్రెస్ అభ్యర్థిని కావ్య, బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే ముందు వరకు కూడా బీఆర్ఎస్ లో పని చేసిన వారే. వేగంగా రాజకీయ సమీకరణాలు చోటుచేసుకున్నాయి. నాటకీయ పరిణామాలతో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం ఒక్కసారిగా వేడెక్కింది. మొదట బీఆర్ఎస్ అభ్యర్థి కోసం ఆరూరి, కడియం కావ్య పోటీ పడ్డారు. టికెట్ రాదని తెలుసుకున్న ఆరూరి బీజేపీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న గులాబీ నేతలు రమేష్ పార్టీ మారడకుండా అడ్డుకున్నారు. ఒక దశలో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఎట్టకేలకు బీఆర్ఎస్ టికెట్ కడియం కావ్యకు టికెట్ ప్రకటించారు. అదే సమయంలో బీజేపీలో చేరిన రమేష్ ను తమ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దింపింది. రాత్రికి రాత్రే కడియం కావ్య తండ్రి శ్రీహరితో కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆ వెంటనే కావ్యను కాంగ్రెస్ అభ్యర్థినిగా ఆ పార్ట వెల్లడించింది. దీంతో బీఆర్ఎస్ లో గందరగోళం నెలకొంది. ఇద్దరు బీఆర్ఎస్ నేతలు పార్టీ మారడంతో గులాబీ నేతలు తలలు పట్టుకున్నారు. అభ్యర్థి కోసం వేగంగా కసరత్తు మొదలుపెట్టారు. జడ్పీ ఛైర్మన్ సుధీర్ కుమార్ పేరు తెరపైకి వచ్చింది. కావ్య డాక్టర్ కావడంతో తమ పార్టీ నుంచి డాక్టర్ నే నిలబెట్టాలని చూసి డాక్టర్ సుధీర్ కుమార్ చే నామినేషన్ వేయించారు. కొద్ది రోజుల క్రితం వరకు గులాబీ పార్టీలో పనిచేసిన వారే ప్రత్యర్థులుగా మారారు.

అందరిని సమన్వయం చేసుకుంటూ

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరి టికెట్ దక్కించుకున్న కడియం కావ్యకు కాంగ్రెస్ అంతర్గత విభేదాలను సరిపెట్టాల్సి వస్తోంది. పాత తరం కాంగ్రెస్ నేతలు కావ్య పట్ల బహిరంగంగానే నిరాసక్తత వ్యక్తం చేయడంతో ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో పార్టీ అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు. కొత్తగా కాంగ్రెస్ లో చేరిన వారికి, పాత వారికి సమన్వయ పరచడం కడియంకు పెద్ద తలనొప్పిగా మారింది. ఆయా సమావేశాల్లో కావ్యకు చేదు అనుభవాలు సైతం ఎదురయ్యాయి. కావ్య ఎదుర్కొంటున్నంతగా అరూరి రమేష్ కు అంత సమస్య కనిపించడం లేదు. బీజేపీలో అంతర్గత విభేదాలు పెద్దగా లేకపోవడంతో ఆయన అందరిని కలుపుకుంటూ ప్రజల వద్దకు వెళ్తున్నారు. అప్పటి వరకు రేసులో లేని బీఆర్ఎస్ అభ్యర్థి అనూహ్య పరిణామాలతో టికెట్ కైవసం చేసుకున్నాడు. పార్టీలోని వారంతా సమిష్టిగా పనిచేయడంతో ఆయన అంతర్గత విభేదాల సమస్య లేకుండా పోయింది.

ఎవరికి వారే జోరుగా ప్రచారం

పార్టీల అభ్యర్థిత్వం ఖరారయ్యాక ప్రధాన పార్టీల నుంచి పోటీలో ఉన్న వారు జోరుగా ప్రచారం చేస్తున్నారు. మండే ఎండల్లోనూ ప్రజలకు కలుస్తున్నారు. ఓటర్లను ఆకట్టుకోవడానికి నేతలు ఫీట్లు చేస్తున్నారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకెళ్తున్నారు. ఆయా పార్టీల అగ్రనేతలు కూడా వరంగల్ లో ప్రచారం నిర్వహించారు.

వరంగల్ పై ప్రత్యేక దృష్టి

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పై ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టిని సారించాయి. అందులో భాగంగా ఇక్కడ ప్రచార సభలు ఏర్పాటు చేశారు. అగ్రనేతలు సభల్లో పాల్గొని ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే మడికొండ, రేగొండ సభల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మరో మారు రావడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్రంలో గ్యారెంటీలు అమలు చేస్తున్నామని, ఇప్పుడు ఇచ్చే హామీలు అమలు చేస్తామని చెపుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పై విమర్శలు గుప్పిస్తూ, రెండు ఒక గూటి పక్షులే అని ప్రచారం చేస్తున్నారు. మే8న ప్రధాని మోడీ సభ తిమ్మాపూర్ లో నిర్వహిస్తున్నారు. బీజేపీలోని ఇతర ప్రముఖ నేతలు ఇప్పటికే ప్రచారం నిర్వహించారు. మోడీ చరిష్మా, కేంద్రం ప్రవేశపెట్టిన స్కీంలు, మేనిఫెస్టోను వివరిస్తూ ఆ పార్టీ నేతలు ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతికి కేరాఫ్ పార్టీలని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. బీఆర్ఎస్ బాస్ కేసీఆర్ బస్సు యాత్ర హనుమకొండకు చేరుకుంది. కేసీఆర్ తనదైన మాటలతో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. ప్రజలకు తనేంటో చెప్పారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, రుణమాఫీ చేయలేదని విమర్శించారు. విభజన చట్టం అమలు చేయడంలో బీజేపీ విఫలమైందని చెప్పుకుంటు ముందుకెళ్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్ తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోవని గులాబీ నేతలు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇలా అగ్రనేతలు వరంగల్ సీటును కైవసం చేసుకోవడానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. పోలింగుకు ఇంకా సమయం ఉండటంతో నేతల పర్యటనకు ఆయా పార్టీలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి.

వరంగల్ పై కాంగ్రెస్ ఫోకస్

- గెలుపే లక్ష్యంగా ప్రణాళిక
- ఇప్పటికే రెండుసార్లు పర్యటించిన సీఎం
- నేడు మరోసారి రాక
- ఈస్ట్, వెస్ట్ లో రోడ్ షోలకు ఏర్పాట్లు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో గెలుపును కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇప్పటికే రెండుసార్లు వరంగల్ పార్లమెంటు నియోజకవర్గానికి వచ్చిన ఆయన తాజాగా మరోసారి ఈ నియోజకవర్గం పర్యటనకు రానున్నారు. వరంగల్ లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వాన్ని పలువురు నేతలు ఆశించగా ఇటీవల బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన స్టేషన్ గణపురం ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించిన విషయం తెలిసిందే. దీంతో పార్టీ కేడర్ లో కొంత అసంతృప్తి చోటుచేసుకుంది. ఇన్నాళ్లు పార్టీలో ఉన్న నేతల్లో ఒకరికి కాకుండా బీఆర్ఎస్ నుంచి వచ్చిన వెంటనే కావ్యకు టికెట్ ఇవ్వటాన్ని హస్తం పార్టీ కేడర్ లో కొందరు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈక్రమంలో అసంతృప్తితో ఉన్న పార్టీ నేతలతో మాట్లాడి పార్లమెంటు ఎన్నికల్లో ఇక్కడి నుంచి విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీ నాయకత్వం ముందుకు వెళుతుంది. ఎలాగైనా ఈ నియోజకవర్గ నుంచి గెలిచి తీరాలనే పట్టుదలతో పార్టీ అధిష్టానం ఉంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పార్లమెంటు స్థానం పరిధిలో పర్యటిస్తున్నారు. మొదట ఏప్రిల్ 24న వరంగల్ నగరంలోని మడికొండ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జన జాతర సభకు ఆయన హాజరయ్యారు. ఆ తర్వాత ఇదే పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రేగొండ వద్ద ఏప్రిల్ 30న జరిగిన కాంగ్రెస్ పార్టీ జన జాతర సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చేందుకు ముఖ్యమంత్రి ఈనెల 7న ఈ నియోజకవర్గం పరిధిలోని వరంగల్ ఈస్ట్, వరంగల్ వెస్ట్ నియోజకవర్గాల్లో రోడ్ షోలో పాల్గొనేందుకు రేవంత్ రెడ్డి నిర్ణయించారు. మంగళవారం సాయంత్రం 6:30 గంటలకు వరంగల్ ఈస్ట్ లో జరిగే రోడ్ షోలో పాల్గొంటారు. అనంతరం 7:45 గంటలకు వరంగల్ వెస్ట్ లో జరిగే రోడ్ షోలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగిస్తారని కాంగ్రెస్ పార్టీ నేతలు వెల్లడించారు. ఈ మేరకు రోడ్ షోల సక్సెస్ కోసం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సోమవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశమై రోడ్ షో నిర్వహణకు సూచనలు చేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కూడా సోమవారం తమ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశమై ముఖ్యమంత్రి పాల్గొనే రోడ్ షో ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. హనుమకొండలో రోడ్డు షో నిర్వహించి చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి ప్రసంగించే విధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఎన్నికల ప్రచార గడువు ముగిసే లోపు మరోసారి కూడా ముఖ్యమంత్రి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్ కుమార్

నగరాన్ని బీజేపీ, కాంగ్రెస్ విధ్వంసం చేశాయి..

- పారిశ్రామిక అభివృద్ధిని విస్మరించాయి
- పార్టీని మోసం చేసిన కడియం, ఆరూరి

మీట్ ది ప్రెస్ లో బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: వరంగల్ నగరాన్ని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు విధ్వంసం చేశాయి, పారిశ్రామిక అభివృద్ధిని ఆ పార్టీలు విస్మరించాయని వరంగల్ పార్లమెంటు స్థానానికి బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న డాక్టర్ సుధీర్ కుమార్ ధ్వజమెత్తారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో సుధీర్ కుమార్ పాల్గొన్నారు. విలేకర్లు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. వరంగల్ నగర అభివృద్ధిని బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు పట్టించుకోలేదన్నారు. పారిశ్రామికంగా ఎలాంటి అభివృద్ధి జరగలేదని దుయ్యబట్టారు. ఉన్న సంస్థలను మూసి వేసి అభివృద్ధి కుంటుపడేలా చేశారని ఆరోపించారు. గతంలో ఇక్కడ అజంజాహి మిల్లు, తోలు పరిశ్రమల ఉండేవి ఇప్పుడు వాటి మనుగడ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది ఏళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని గుర్తుచేశారు. భూపాలపల్లి కి రైలు మార్గం ఏర్పాటు కావాల్సి ఉందన్నారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు అడ్డుకున్నాయని విమర్శించారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేసి పెట్టుబడిదారుల చేతిలో తెలంగాణను పెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. గత 20 సంవత్సరాల నుంచి గులాబీ పార్టీలో తాను ఒక క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పని చేస్తున్నానని చెప్పుకచ్చారు. మూడు సార్లు తాను ప్రజా ప్రతినిధిగా పనిచేసినా... ఒక్క చిల్లి గవ్వ కూడా అవినీతికి ఆస్కారం ఇవ్వలేదని ఒక ప్రశ్నకు బదులిచ్చారు. దేశం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. బీజేపీకి 29 రాష్ట్రాల్లో తెలంగాణ ఒక రాష్ట్రం, కానీ తమకు ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమే అన్నారు. దేశంలో మోడీ పాలనతో ప్రజలు విసిగి పోయారు. మోడీ పాలనలో గుజరాత్ అభివృద్ధి చెందుతుందేమో కాని తెలంగాణ కాదన్నారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ లకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. తల్లి లాంటి పార్టీని మోసం చేసిన కడియం శ్రీహరి, ఆరూరి రమేష్ కు వరంగల్ ప్రజలు ఓటు రూపంలో తగిన గుణపాఠం చెప్తారని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమని, ప్రాంతీయ పార్టీల మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని చెప్పారు. వరంగల్ పార్లమెంట్ స్థానంలో గులాబీ జెండా ఎగుర వేస్తామని పేర్కొన్నారు.

కవితకు బెయిల్ నిరాకరణ

- తిహార్ జైల్లోనే ఎమ్మెల్సీ కవిత

అక్షర దర్బార్, ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ నిరాకరించింది. ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత బెయిల్ పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన కోర్టు తాజాగా ఈ తీర్పుని చ్చింది. ప్రస్తుతం కవిత తిహార్ జైల్లో ఉన్నారు. స్టార్ క్యాంపెయినర్‌గా ప్రచారంలో పాల్గొనాల్సి ఉందని, మహిళగా పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం బెయిల్‌కు అర్హత ఉందని కవిత బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆధారాలు లేకుండానే కవితను అరెస్టు చేశారని ఆమె తరపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. మరోవైపు సీబీఐ, ఈడీ తరపు న్యాయవాది కవితకు బెయిల్ ఇవ్వొద్దని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఆమె బయటకు వస్తే దర్యాప్తును ప్రభావితం చేస్తారని పేర్కొన్నారు. మద్యం కేసులో కవితే కీలక సూత్రధారి, పాత్రధారి అని ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ న్యాయస్థానానికి తెలిపింది. ఇరువైపులా వాదనలు విన్న సీబీఐ ప్రత్యేక కోర్టు కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.

రైతు భరోసా విడుదల

- రూ.2వేల కోట్లు విడుదల చేసిన తెలంగాణ సర్కార్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: రైతులకు తీపికబురు అందించింది తెలంగాణ ప్రభుత్వం. ఎప్పటి నుంచో వేచిచూస్తున్న రైతు భరోసా నిధులు సోమవారం రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి. 5ఎకరాలకు పైబడిన అన్నదాతల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.2వేల కోట్లు విడుదల చేసింది. ఐదెకరాలలోపు వారికి ఇప్పటికే కొంత మందికి రైతు భరోసా జమయ్యాయి. లోకసభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ఎన్నికల అధికారుల అనుమతితో తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసాను విడుదల చేసింది. ఈనెల 8లోపు నిధులు విడుదల చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పినట్లుగానే సోమవారం రైతుల ఖాతాలో జమకావడంతో రైతుల మొబైల్లకు మెస్సేజ్ లు వచ్చాయి.

తల్లి గెలుపు కోసం కూతురు ప్రచారం

అక్షర దర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం ఆమె కూతురు సోమవారం ప్రచారం నిర్వహించి ఆకట్టుకుంది. మహబూబాబాద్ మున్సిపాలిటి 9వ వార్డులో ఇంటింటి ప్రచారంలో కవిత కూతురు మహతి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అందరిని పలకరిస్తూ ముందుకెళ్లారు. పిండి వంటలు చేసి ఆకట్టుకున్నారు.

ప్రచారంలో పాల్గొన్న మహతి

ఈవీఎంలను పరిశీలించిన ఆర్వో

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: లోకసభ ఎన్నికల సందర్భంగా భద్రపరిచిన ఈవీఎంలను వరంగల్ ఆర్వో ప్రావీణ్య పరిశీలించారు. ఈ నెల 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూముల వద్ద వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జరుగుతున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను ఆర్వో, కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం పరిశీలించారు.

వరంగల్ కు భూగర్భ డ్రైనేజీ

- భూపాలపల్లి, పరకాల రైల్వే లైన్ అనుసంధానం
- రైల్వే డివిజన్ గా కాజీపేట రైల్వే స్టేషన్
- వరంగల్ - హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్
- మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్దరణ
- మేడారం జాతరకు జాతీయ హోదా
- బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ మేనిఫెస్టో విడుదల

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్ మహానగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి కృషి చేస్తానని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. ఈనెల 8న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరంగల్ పర్యటన నేపథ్యంలో సోమవారం ఆయన హనుమకొండ హంటర్ రోడ్డులోని బీజేపీ పార్లమెంట్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అభ్యర్థిగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి అరూరి సంకల్ప పత్రం (మేనిఫెస్టో) విడుదల చేశారు. వరంగల్ మహానగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. మామునూర్ ఎయిర్ పోర్ట్ పునరుద్దరణకు అనుమతులు తీసుకొస్తానని చెప్పారు. కాజీపేట రైల్వే స్టేషన్ ను డివిజన్ స్థాయిలో అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధికి, వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి, పసుపు, మరియు ఉద్యానవనాల అభివృద్ధికి, వస్త్ర పరిశోధన కేంద్రం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. భూపాలపల్లి–పరకాలకు రైల్వేలైన్ అనుసంధానం, శాయంపేట, సంగెం, రఘునాథపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. వరంగల్– హైదరాబాద్ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, నూతన జిల్లాల్లో నవోదయ గురుకులాలు, ఐఐఎం ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. యూజీసీ నిధుల ద్వారా కాకతీయ యూనివర్సిటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు. వ్యవసాయ ఆధార పరిశ్రమల ఏర్పాటు, మౌళిక వసతుల కల్పన, యువకులు, విద్యార్థులకు క్రీడా మైదానాల ఏర్పాటుకు కృషి చేస్తానని, వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని రమేష్ ప్రకటించారు.

మేడారం జాతరకు జాతీయ హోదా

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు జాతీయ హోదా, కాకతీయ కళా సంపదకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు కోసం కృషి చేస్తానని అరూరి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ వాటాధనం కేటాయింపులు పూర్తి స్థాయిలో ఒత్తిడి తెచ్చి ప్రజాప్రయోజనాలు తీర్చుతానని అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో మోది మూడోసారి ప్రధాన మంత్రి కావడం ఖాయం. ఈ తరుణంలో వరంగల్ పార్లమెంట్ సమగ్ర అభివృద్ధి కోసం మీ సంపూర్ణ మద్దతు కోరుతున్నానని అన్నారు.

హాస్యాస్పదం

ఇరవై ఏండ్లు ఈ జిల్లా నుంచి ఉన్నత పదవులు అనుభవించిన కడియం శ్రీహరి ఏనాడు చేయని అభివృద్దిని నేడు తన కూతురు ద్వారా చేస్తామని ప్రగల్భాలు పలుకుతుండటం హాస్యాస్పదమని రమేష్ విమర్శించారు. మరో పార్టీ నుంచి గెలిచిన ఎంపీ గత పదేళ్లుగా ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి సంగతి దేవుడెరుగు కనీసం ప్రజలకు కూడా అందుబాటులో లేని విషయం మీ అందరికీ తెలిసిందేనని అన్నారు. నేను మీ తోడుగా, మీ ఇంటి బిడ్డగా అనునిత్యం అందుబాటులో ఉంటూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని మాటిస్తున్నాను. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించండి. నన్ను మీకు సేవ చేసేందుకు పార్లమెంటుకు పంపండని ఆయన ప్రజలను కోరారు. ఈ నెల 8న భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనే వరంగల్ జన సంకల్ప సభలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అరూరి పిలుపునిచ్చారు. ఈ మాజీ ఎమ్మెల్యేలు టి రాజేశ్వరరావు, వన్నాల శ్రీరాములు, పార్లమెంట్ ప్రభారీ మురళీధర్ గౌడ్, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, నిశిధర్ రెడ్డి, అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, పార్టీ నేతలు అమరేందర్ రెడ్డి, లక్ష్మీ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

మేనిఫెస్టోను విడుదల చేస్తున్న రమేష్

04
సోమవారం
06.05.2024
వరంగల్
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

సొంత పార్టీలోనే కడియం కుంపటి

- అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను ఓడించేందుకు డబ్బు ఖర్చు
- దళితులకు అన్యాయం చేసిన తొలి వ్యక్తి శ్రీహరి
- తాటికొండ రాజకీయ జీవితాన్ని నాశనం చేసింది ఆయనే
- నేను నిఖార్సయిన దళిత బిడ్డను, ఉద్యమకారుడిని
- వరంగల్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్

అక్షర దర్బార్, స్టేషన్ గణపురం: మంత్రిగా ఉన్న సమయంలో అనేక మంది దళిత యువకులను ఎన్ కౌంటర్ చేయించిన నరరూప రాక్షసుడు కడియం శ్రీహరి అని వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ఆరోపించారు. స్టేషన్ గణపురం మండలం తాటికొండ గ్రామం, రఘునాథపల్లి మండల కేంద్రంలో సోమవారం కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న ఆయన ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై విరుచుకు పడ్డారు. కడియం శ్రీహరి గురించి ప్రత్యేకంగా మీకు చెప్పనవసరం లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దళితులకు అన్యాయం చేసిన మొదటి వ్యక్తి కడియం శ్రీహరి. పదేళ్లు చంద్రబాబు ప్రభుత్వంలో, ఐదేళ్లు కేసీఆర్ కేబినెట్ లో పనిచేశారు ఆయన. ఒక్కరంటే ఒక్కరికైనా దళితుడికి మేలు చేశారా? ఒక్క దళితుడికైనా ఏమైనా పదవులు ఇప్పించారా? అని విమర్శించారు. నిఖార్సయిన మాదిగ బిడ్డ, తెలంగాణ ఉద్యమంలో తన పదవికి రాజీనామా చేసిన తాటికొండ రాజయ్య రాజకీయ జీవితం నాశనం చేసింది ఎవరు? కడియం శ్రీహరి కాదా? అన్నారు. నేను వర్ధన్నపేటలో మూడో సారి గెలిస్తే, ఎక్కడ మంత్రి అయితానో అనే భయంతో గత ఎన్నికల్లో నన్ను ఓడించడానికి డబ్బు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అర్థం కావడం లేదా? కడియం శ్రీహరి చేసిన కుట్రలు. నా వెనుకే ఉండి, వెన్నుపోటు పొడిచి, నన్ను ఓడించిన వారు ఇవ్వాళ కడియం శ్రీహరి వెంట తిరుగుతున్నారు. దళిత బిడ్డనైన నన్ను ఓడించడానికి సొంత పార్టీలోనే కుంపటి పెట్టిన నీచుడు కడియం శ్రీహరి అని ధ్వజమెత్తారు. నక్సలైట్లు ఆనాడే కడియం శ్రీహరిని దళిత దొర అని పిలిచారు. ప్రజలకు దళిత బిడ్డ కావాలా? దళిత దొర కావాలా? అన్నారు.

- ఆలోచన చేయాలి...

కాంగ్రెస్ నేతలు ఆలోచన చెయ్యాలి, కావ్యకి టిక్కెట్ ఎందుకు ఇచ్చారు అని?. ఇది వరంగల్ ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం. నేను కేవలం బీజేపీ అభ్యర్థిని మాత్రమే కాదు. నిఖార్సయిన ఉద్యమ కారుడిని. నిఖార్సయిన దళిత బిడ్డనని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కూడా ఆలోచించాలి. కడియం కావ్యకు టికెట్ ఇచ్చినందుకే నేను పార్టీని వీడాను. కడియం శ్రీహరిని రాజకీయ సమాధి చేయడానికి కలిసి రావాలని కోరుతున్నానని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉవ్వెత్తున ఎగిసిన దళిత ఉద్యమాన్ని అణచివేసింది కడియం శ్రీహరే. దళిత వర్గాల్లో చీలిక తెచ్చి, దళిత గొంతులను నొక్కింది కడియం శ్రీహరేనని అరూరి మండిపడ్డారు.

- పర్యాటక కేంద్రంగా మారుస్తా

ప్రధాని మోడీ హయంలో దేశంలో రూపురేఖలు మారుతున్నాయి. అధికారం కోసం కాదు.. ప్రజల కోసం ఆలోచన చేసే వ్యక్తి మోడీ అన్నారు. దేశం సుస్థిరంగా ఉండాలి అంటే, మన సంస్కృతి సంప్రదాయాలు కాపాడాలి అంటే అది బీజేపీతో సాధ్యం అన్నారు. నేను ఎంపీగా గెలిస్తే వరంగల్ ను దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారుస్తానని చెప్పారు. వరంగల్ పార్లమెంటు పరిధిలోని అన్ని దేవాలయాలను అభివృద్ధి చేసేందుకు నిధులు పట్టుకొస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

కాంగ్రెస్ లో చేరిన కార్యకర్తలతో ఎమ్మెల్యే దొంతి

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం..

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్ నర్సంపేట/దుగ్గొండి : కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. దొంతి మాధవరెడ్డి అనే నేను నాయకుడిని కాదని నిత్య ప్రజా సేవకుడిని అని స్పష్టం చేశారు. సోమవారం కొండ కానాపురం, దుగ్గొండి, చెన్నారావుపేట మండలాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే దొంతి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో జరిగిన సమావేశంలో దొంతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున వలుసలు పొటెత్తుతున్నాయని తెలిపారు. మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించాలని వేడుకున్నారు.

గిర్నిబావి ఎంజేపీటీ విద్యార్థులకు సన్మానం

ఉన్నత విద్యతోనే విద్యార్థులకు మంచి గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పదో తరగతి పరీక్షలో 10జీపీఏ సాధించిన గిన్నిబావిలోని ఎంజేపీటీ గురుకుల విద్యాలయానికి చెందిన విద్యార్థులను సోమవారం ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో విద్యాలయం ప్రత్యేక అధికారి దేవేందర్, ఉపాధ్యాయులు ప్రభాకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ లో విషాదం..

అక్షర దర్బార్ , పరకాల : నడికూడ మండలం రామకృష్ణాపురం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన గాజ కుమార్ స్వామి (45), కూతురు శ్రీవిద్యను చదువు విషయమై మందలించాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన శ్రీవిద్య పురుగుల మందు తాగడంతో అది చూసిన తండ్రి కూడా పురుగుల మందు తాగాడు. దీంతో తండ్రి మరణించగా, కూతురు శ్రీవిద్యను హాస్పటల్ తరలించారు శ్రీవిద్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

శ్రీనివాస కాలనీలో బీజేపీ ప్రచారం

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణం 45వ బూత్ శ్రీనివాస కాలనీలో సోమవారం బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ కు మద్ధతుగా ఆ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి, పరకాల పట్టణ ఉపాధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జి సంఘ పురుషోత్తం, నాయకులు మామిళ్ళపల్లి సారంగపాణి, 36 బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్, 37 అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు, 45 బూత్ అధ్యక్షులు సంఘ నరేష్, బూర వెంకటేశ్వర్లు, వేముల అశోక్, మంతెన సంతోష్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రవీందర్ రావు

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం తీసుకోవాలి

అక్షర దర్బార్ ఖానాపూర్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్రావు కోరారు. సోమవారం మండలంలోని అయోధ్య నగర్, అశోక్ నగర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈవీఎంలో స్పష్టంగా అభ్యర్థుల గుర్తులు

తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : బ్యాలెట్ యూనిట్లలో ఓటర్లకు గుర్తులు స్పష్టంగా కనిపించేలా పకడ్బందీగా అమరుస్తున్నట్లు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ తెలిపారు. సోమవారం సింగరేణి మినీ ఫంక్షన్ హాల్లో కొనసాగుతున్న ఈవీఎం, వీవీ ప్యాట్ల కమిషనింగ్ రెండో రోజు ప్రక్రియను, జెడ్పీహెచ్ఎస్ లో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రాతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో 317 పోలింగ్ కేంద్రాలున్నాయని అన్నారు. వరంగల్ పార్లమెంట్ బరిలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున మూడు బ్యాలెట్ యూనిట్లు వినియోగించాయాల్సి ఉన్నట్లు తెలిపారు. మొత్తం ఈ ఎన్నికల ప్రక్రియకు 1236 బ్యాలెట్ యూనిట్లు, 412 కంట్రోల్ యూనిట్లు, 412 వీవీ ప్యాట్లు కమిషనింగ్ ప్రక్రియ పగడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ 8 వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అవకాశం ఉందని తెలిపారు. 7, 8 తేదీలు అనగా రెండు రోజులు మాత్రమే సమయం ఉన్నందున పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని పర్యవేక్షణకు డీపీవో నారాయణరావును నోడల్ అధికారిగా నియమించామన్నారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణ రావు, ఆర్డీవో, సహాయ రిటర్నింగ్ అధికారి మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న సాధారణ ఎన్నికల పరిశీలకులు